# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శనివారం | 13 జూలై 2024 | పేజీలు 8


## కేసీఆర్ పై సుదీర్ఘ పోరాటం చేశాం

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్న కిషన్ రెడ్డి
- రేవంత్ సొంత జిల్లాలో కూడా బీజేపీ జెండా ఎగిరిందని వ్యాఖ్య
- రాష్ట్రంలో బీజేపీ ఓటు బ్యాంకు 35 శాతానికి పెరిగిందన్న కిషన్ రెడ్డి

-2 లో





# పార్టీ పిరాయింపుల్లో..! ఆంతర్యం..?

- ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నేతలు..! ప్రజలకి సేవ చేస్తారా..?
- ఏ పార్టీ అధికారంలో ఉంటే..! ఆ పార్టీలోకి మారడం ఈ తరం నాయకులకు ఆనవాయితీగా మారింది..!
- ప్రతిపక్షం లేకుండా చేద్దామని, అప్పుడు బీఆర్ఎస్..! ఇప్పుడు కాంగ్రెస్..!ఒకే ధోరణితో వ్యవహరిస్తోంది..
- చేరికలతో సొంత పార్టీ నాయకులను ధిక్కరిస్తూ..! కక్ష సాధింపులకు ప్రాధాన్యత ఇస్తున్నారా..?
- 2014లో కాంగ్రెస్‌ను నామ రూపాలు లేకుండా చేద్దామనే యోచనతో బీఆర్ఎస్ స్కెచ్ ఏమైంది..!
- 2024లో బీఆర్ఎస్‌ని లేకుండా చేద్దామని కాంగ్రెస్ దిట్టం.. భవిష్యత్తులో ఏం జరగబోతోంది..?
- అప్పుడు-ఇప్పుడు ఈ వ్యవహారంలో సొంత పార్టీ నాయకులకు, నమ్ముకున్న క్యాడర్‌కి మోసం..?
- ఈసారి చేర్చుకున్న వారికి..! సొంతపార్టీ నేతలను కాదని, వచ్చేసారికి టికెట్ ఇవ్వగలరా..?

### అధికారమా..? వ్యక్తిగత స్వార్థమా..?

### గోగులపాటి కృష్ణమోహన్ మనోగతం

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 12:

అధికారంలోకి వచ్చిన పార్టీలు..! సంపూర్ణ మెజారిటీతోనే ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ..! ప్రతిపక్ష ఎమ్మెల్యేలను తమ పార్టీలోకి ఆహ్వానించడానికి గల కారణాలను ఒకసారి పరిశీలిస్తే..! ప్రతిపక్షాన్ని పూర్తిగా విచ్ఛిన్నం చేయడం అనేది ప్రధాన ఉద్దేశంగా భావించవచ్చు.. కానీ చరిత్రలో ప్రతిపక్ష పార్టీ పూర్తిగా తుడిచి పెట్టిన దాఖలాలు అంతగా ఉన్నాయా..? ఇక పనైపోయిందన్న పార్టీలు తిరిగి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో అధికారం చేజిక్కించుకున్న సంధర్భాలు కూడా మనం తెలుగు రాష్ట్రాలలో తాజాగా చూస్తున్నాం.. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనాన్ని..! తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపును మనం ఉదాహరణగా తీసుకోవచ్చు.. అయితే ప్రస్తుతం తెలంగాణలో కూడా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేయాలనే ప్రయత్నంలో ఉంది.. "చెడపకురా  చెడేవు" అన్న నానుడి రెండు రాష్ట్రాల్లో తేటతెల్లం చేసింది.. గతంలో కాంగ్రెస్, టిడిపి ఎమ్మెల్యేలను చేర్చుకున్న బీఆర్ఎస్‌కి.. మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలతో గులాబీ నేతలకు అనుభవం వచ్చింది.. రాబోయే కాలంలో కాంగ్రెస్ కూడా చవిచూడబోతోంది అనడంలో అతిశయోక్తి కాదు..!

తెలంగాణ స్వ రాష్ట్ర సాధనతో.. నేతల్లో స్వార్థం, పెరిగిపోయింది.. నాడు అత్యధిక సీట్లు గెలుపొంది, అధికారం చేజిక్కించుకున్న బీఆర్ఎస్..! ప్రతిపక్షం లేకుండా చేద్దామనే ఉద్దేశంతో స్వార్థ పూరిత నాయకులను పార్టీలో చేర్చుకున్నారు.. నేడు తనకు వచ్చిన మెజార్టీ సీట్లతో ప్రస్తుతం అధికారంలో ఉన్నప్పటికీ..! టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకొని ఆ పార్టీని పూర్తిగా నిర్వీర్యం చేయాలనే దృఢసంకల్పంతో ఉన్నట్టు కనిపిస్తుంది.. ఇందులో భాగంగానే ఇప్పటికీ 8 మంది ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. ఇక మిగిలిన ఎమ్మెల్యేలను కూడా త్వరలో చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నట్లు

-2లో

## మొక్కలు నాటి.. సంరక్షణా బాధ్యత చేపట్టాలి..

### వనమహోత్సవంపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సమీక్ష సమావేశం..



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్..

- మున్సిపాలిటీలకు, ఎంపీడీవోలకు అప్పగించిన టార్గెట్ పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశం..
- వర్షాకాలం అయినందున మొక్కలు నాటాలని, సూచించారు..
- చెట్లు పెంచడం వలన మానవ మనుగడకు ఎంతో దోహదపడుతుంది..
- నాటిన మొక్కలకు ట్రీ గార్డ్ ఏర్పాటు చేసి సంరక్షించాలి..
- అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనుల పురోగతిని పర్యవేక్షించాలి..
- మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కౌంటర్లు ఉండాలి..
- గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం కింద వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు..

-3 లో

## ఎదుగుదలను జీర్ణించుకోలేకనే..!కుట్రలు పన్నారు..

### నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు ముకుమ్మడి రాజనామా..



నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు రాజీనామా..

- పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘించి నూతన కమిటీ ఏర్పాటుకు నిరసనగా రాజీనామా..
- ఎదుగుదలను ఓర్వలేకనే, రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ స్థాయి నాయకులు కుట్రలు..
- పదవికి మాత్రమే దూరమవుతున్న.. ప్రజలకు కాదు..! ఆకుల సతీష్ ఆసక్తికర వ్యాఖ్యలు..

-4 లో

# పార్టీ పిరాయింపుల్లో..! ఆంతర్యం..?

**ఏది ఏమైనప్పటికీ ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు.. ప్రజా నిర్ణయాన్ని కాదని, వారి ఇష్టానుసారంగా పార్టీ ఫిరాయింపులకు పాల్పడటం ఏదో ఒకరోజు ఎదురు తిరిగే సమయం వస్తుంది.. ఎమ్మెల్యేలు వ్యక్తిగత స్వార్థాల కోసం ప్రజల అభిమానాన్ని తాకట్టు పెడుతున్నారని అనిపిస్తుంది. ఏదిఏమైనా తగిన మూల్యం చెల్లించుకోక మానరు. ఇక ఏం జరుగుతుందో కాలమే నిర్ణయిస్తుంది..**



గోగులపాటి కృష్ణమోహన్.. సీనియర్ జర్నలిస్టు..

## బిఆర్ఎస్ అధినాయకత్వంలో మార్పులు అనివార్యం...

ఇకపోతే బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వంలో మార్పులు అనివార్యమనిపిస్తుంది, ప్రస్తుతం పార్టీ ఫిరాయించిన నాయకులు చెప్పే కారణాలు చూస్తే ఆ పార్టీ (బీఆర్ఎస్ పార్టీ) లో ఎమ్మెల్యేలకు స్వేచ్ఛ లేదని, తమ అధినేతను కలుసుకునే అవకాశం కూడా ఉండదనే వాదనలు, కాదు వేదనలు అంటూ వ్యంగ్యంగా వినిపిస్తున్నాయి. కాబట్టి ఇప్పటికైనా అధినాయకత్వం తమ పార్టీ నాయకులకు వ్యక్తిగతంగా కనీసం మూడు నెలలకు ఒకసారైనా తగినంత సమయం కేటాయించాలి, పార్టీ కింది స్థాయి నాయకులతో ఆరు నెలలకొకసారి సమావేశాలు నిర్వహించాలి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన వీరుల కుటుంబాలను గుర్తించి ఇప్పటికైనా వారికి తగిన న్యాయం చేయాలి. అవినీతికి, చరమగీతం పాడి అవినీతి పరులపై పోరాటానికి నాంది పలకాలి, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ ప్రజలతో మమేకమవ్వాలి..

## ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ను వీడితే నష్టమేముంది..?

ఇక ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరితే బీఆరెస్ పార్టీకి పెద్దగా వచ్చే నష్టమేమీ లేదు. ఎందుకంటే బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి శాసనసభ ఎన్నికలలో ఓటింగ్ శాతంలో రెండు శాతం మాత్రమే తేడా ఉంది. అదే మహానగరంలో మంచి ఊపు మీద ఉన్న బిఆర్ఎస్..! గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం వెనకబడిందని చెప్పవచ్చు కానీ ఈ తేడా ఎక్కువ కాలం ఉండదు.. అధికార పార్టీ చేసే తప్పులతో, ప్రతిపక్షం పార్టీ మళ్ళీ పుంజుకునే అవకాశం లేకపోలేదని విశ్లేషకుల అభిప్రాయం.. అధికార పార్టీపై వ్యతిరేకత అనేది ఎప్పటికీ ఉండనే ఉంటుంది. అది ఏ పార్టీ ఉన్నా ఆ మాత్రం వ్యతిరేకత ఎదుర్కోక తప్పదు.. తెలంగాణ తెచ్చిన పార్టీగా బిఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో ఇప్పటికీ ఎక్కడో ఒకచోట అభిమానం అనేది అలాగే ఉందని చెప్పవచ్చు. కాబట్టి పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు భవిష్యత్తులో పెద్ద ఎత్తున నష్టపోతారని అనిపిస్తుంది.. ఆయా నియోజకవర్గాలలో వచ్చే ఎన్నికల్లో ఉన్న సీటు సీనియర్లకు కాదని సిటింగులకు ఇస్తారనే నమ్మకం ఉండదు. ఎందుకంటే ఆ తరువాత గెలిచినా..! మరో అధికార పార్టీలోకి వెళ్ళరని గ్యారంటీ లేదు కాబట్టి..

## ఆస్తులు కాపాడుకునేందుకే అంటూ విమర్శలు..!

ప్రతిపక్షం ఎమ్మెల్యేలు పార్టీలు మారడానికి ప్రధాన కారణాలు విశ్లేషిస్తే... కొంతమంది ఎమ్మెల్యేలు చేసిన భూకబ్జాలు, అవినీతి భాగోతాల నుండి రక్షించబడేందుకు, ఆస్తులు కాపాడుకునేందుకు అధికార పార్టీలో చేరుతున్నారని విమర్శలు వస్తున్నాయి.. ఎందుకంటే ప్రస్తుత ఎమ్మెల్యేలుగా పార్టీలు మారిన వారికి మంత్రి పదవి కూడా వచ్చే అవకాశం లేదు. ఉన్న అధికార పార్టీలోనే సీనియర్లు చాలామంది మంత్రి పదవులు రాక కొట్టుమిట్టాడుతున్నారు. ఇక కొత్తగా పార్టీలో చేరిన వారికి మంత్రి పదవులు ఇస్తే సీనియర్లతో ఎదురు దాడులు తప్పవు అన్న విషయం అందరికీ తెలిసిందే..! మరి అధికారికంగా ఎలాంటి ప్రయోజనం లేకుండా పార్టీలు మారడానికి మరొక కారణం పెద్దమొత్తంలో డబ్బులు ఎరజూపడమేనని ఆరోపణలు ఉన్నాయి..

- మొదటి పేజీ తరువాయి

చర్చలు జరుపుతున్నారని వార్తలు వస్తున్నాయి.. చేరికలపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి..

అప్పుడు, ఇప్పుడు సొంత పార్టీ నేతలు నమ్మకద్రోహానికి తలపెడితే..! ముఖ్యమంత్రి సీటుకు వేటు పడకుండా ముందస్తుగా చేరికలతో తన బలాన్ని పోగుచేసి పెట్టుకుంటున్నారా..? అంటూ సందేహాలను వెలిబుచ్చే వాళ్ళు లేకపోలేదు..! అలాంటి ఘటనలు జరుగకుండా..! కొత్తగా పార్టీలో చేరిన కొత్త ఎమ్మెల్యేల మద్దతుతో ముఖ్యమంత్రిగా కొనసాగవచ్చని అభిప్రాయం కూడస కావచ్చని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

## చేరికలతో ఎవరికి ప్రయోజనం..? చేర్చుకున్న వారికా..? చేరిన వారికా..?

ఇక్కడ గమనించాల్సిన ప్రధాన విషయం ఏమిటంటే..! ప్రతి పార్టీలోనూ ఒక ప్రత్యేకమైన క్యాడర్, నేతలు ఉంటారు.. వాళ్ళు పార్టీనే నమ్ముకుని ఏళ్ల తరబడి నిలకడగా ఉన్నచోట.. వారి అభిప్రాయాన్ని సేకరించకుండానే.. చేరికలు, అలకలు,ఆ తర్వాత బుజ్జగింపులు రోజూ చూస్తూనే ఉన్నాం..! ఇంతవరకు బాగానే ఉంది..! వచ్చే ఎన్నికల్లో సొంత పార్టీ క్యాడర్‌ను వదిలేసి చేరికల నేతలకు సీటు ఇవ్వగలరా..? ఒకవేళ ఇంటి కూర కంటే బయటి కూరే రుచిగా ఉంటుందనే నానుడికి అద్దం పడుతూ.. కొత్త వాళ్ళకు ప్రాధాన్యత ఇస్తే..! ఏళ్ళ తరబడి పార్టీని నమ్ముకున్న నేతల పరిస్థితి..? ఒకవేళ సొంత పార్టీ నాయకులకే సీట్లు కేటాయిస్తే..! పార్టీని నమ్ముకుని కండువా కప్పుకున్న వారి పరిస్థితి..? ఒక సీటుకు రెండు వైపులా న్యాయం చేయగలరా..? అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్న నియోజకవర్గంలో అభివృద్ధి ఎలా ఉంది..!ఇప్పుడు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారిపోవడం వల్ల వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరుతుంది అన్నది మాత్రం ప్రశ్నార్థకంగా ఉంది..? ఎందుకంటే... చాలామంది ఎమ్మెల్యేలు నియోజకవర్గ అభివృద్ధే తమ లక్ష్యంగా పార్టీలు మారుతున్నామని చెబుతున్నప్పటికీ.. గతంలో గాని ప్రస్తుతం కానీ ఆయా నియోజకవర్గాలలో ఎంత మాత్రం అభివృద్ధి జరిగిందో మనం గమనించవచ్చు..

# కేసీఆర్ పై సుదీర్ఘ పోరాటం చేశాం

**హైదరాబాద్ పెన్ పవర్:**అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కూడా బీజేపీ జెండా ఎగిరిందని చెప్పారు. గతంలో రేవంత్ ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్ గిరిలో కూడా బీజేపీ సత్తా చాటిందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఓటు బ్యాంకు 14 శాతం నుంచి 35 శాతానికి పెరిగిందని తెలిపారు. బీజేపీకి ఓట్లు వేసి సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని చెప్పారు. ఎన్నికల్లో బీజేపీ అద్భుత ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. కేసీఆర్ నిరంకుశ, నియంతృత్వ పాలనపై సుదీర్ఘ పోరాటం చేశామని చెప్పారు. పదేళ్ల పాటు తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ ప్రజల ఆగ్రహానికి గురైందని, ఒక్క ఎంపీ సీటును కూడా గెలవలేకపోయిందని ఎద్దేవా చేశారు. రాజకీయ ఫిరాయింపులే అజెండాగా కాంగ్రెస్ పాలన సాగుతోందని విమర్శించారు.

# కవిత డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**హైదరాబాద్ పెన్ పవర్:**ఢిల్లీ మద్యం పాలసీ కేసులో తనకు డిఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణను వాయిదా వేసింది. కేసులో కవిత పాత్రపై సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశం, సీబీఐ కేసులో డిఫాల్ట్ బెయిల్ ఇచ్చే పిటిషన్‌పై విచారణను జులై 22కు వాయిదా వేసింది.



ఈ మేరకు ట్రయల్ కోర్టు జడ్జి కావేరి భవేజా తెలిపారు. సీబీఐ ఛార్జిషీట్‌లో తప్పులు ఉన్నాయని కవిత తరఫున సీనియర్ న్యాయవాది నితీశ్ రాణా వాదనలు వినిపించారు. ఛార్జిషీట్‌లో ఎలాంటి తప్పులు లేవని సీబీఐ తరఫు న్యాయవాది పేర్కొన్నారు.

# మొక్కలు నాటి.. సంరక్షణా బాధ్యత చేపట్టాలి..





## మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల్లో.. ప్రజాపాలన కౌంటర్‌లు ఉండాలి..

మున్సిపాలిటీ, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కౌంటర్లు ఉండాలన్నారు. గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం కింద వచ్చే దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అందించిన గృహజ్యోతి, మహాలక్ష్మి ( గ్యాస్) పథకం విజయవంతంగా కొనసాగేలా అమలు తీరును పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ డేటా విభాగంలో కంప్యూటరీకరణ చేయడానికి..! ఆపరేటర్‌లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.. ఎక్కువగా దరఖాస్తులు వచ్చినయెడల రెండు సిస్టమ్‌లు కూడా ఉపయోగించాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ సాంబశివరావు, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ జానకిరామ్, మున్సిపల్ అధికారులు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 12:** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలకు, ఎంపీడీవోలకు, జిల్లా అధికారులకు కేటాయించిన లక్ష్యాలను, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులకి ఆదేశించారు.. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వనమహోత్సవం, అమ్మ ఆదర్శ పాఠశాల, ప్రజాపాలన కేంద్రాలు, మహిళా శక్తి అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమం కింద జిల్లాలో 63 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మొక్కలు నాటేందుకు రెడీగా ఉన్నాయని తెలిపారు.. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున మొక్కలు బ్రతికే అవకాశం ఎక్కువగా ఉన్నాయని..!తక్షణమే మొక్కలు నాటడం మొదలు పెట్టాలన్నారు.. ప్రతి ఒక్కరు ఇంటిముందు మొక్కలు నాటేందుకు మొక్కలు పంపిణీ చేయాలన్నారు. చెట్టు పెంచడం వల్ల ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుందని, దీంతో మానవ మనుగడకు చెట్లు ఎంతో మేలు చేస్తుందనీ అన్నారు. వన మహోత్సవంలో విరివిరిగా మొక్కలు నాటి పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ అధికారులకు, ఎంపీడీవోలకు, జిల్లా అధికారులకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి పక్కా యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని మొక్కలు నాటే ప్రదేశాలను ముందస్తుగా గుర్తించాలన్నారు.. నాటిన మొక్కలకు ట్రీగార్డ్ ఏర్పాటు చేసి సంరక్షణ చర్యలు చేపట్టాలని మొక్కలను సంరక్షించాలని కలెక్టర్ కోరారు..



## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష..

మేడ్చల్ జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రభుత్వ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులు చాలావరకు పూర్తయ్యాయని..! ఇప్పటికీ పలు స్కూల్లలో వివిధ దశలో కొనసాగుతున్న పనులను పూర్తి చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను కోరారు.. మండలాల వారీగా పనుల పురోగతిపై సమీక్షిస్తూ అధికారులందరూ తమకు కేటాయించిన పనులను పూర్తి చేయాలన్నారు.. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన మైనర్ రిపేర్లు, ఎలక్ట్రిషన్, త్రాగునీరు టాయిలెట్స్, వంటి మౌలిక వసతుల పనులు చాలావరకు పూర్తయ్యాయని ఇంకా మిగిలి ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలి అన్నారు. గతంలో పాఠశాలలో ఉన్న పరిస్థితులను అమ్మ ఆదర్శ పాఠశాల పనులు చేపట్టిన తర్వాత పాఠశాలల ఫోటోలను సమర్పించాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు.. నిధుల కొరత లేదన్నారు..

# చెల్లెలి మృతదేహాన్ని 5 కి.మీ. మేర భుజంపై మోసుకెళ్లిన అన్నలు.. యూపీలో విషాదం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తరప్రదేశ్‌లోని లఖీంపూర్ ఖేరీ జిల్లాలో గుండెల్ని పిండేసే సంఘటన చోటుచేసుకుంది. టైఫాయిడ్ బారిన పడిన ఓ టీనేజీ బాలిక మెరుగైన వైద్యం అందక కన్నుమూయడంతో ఆమె మృతదేహాన్ని ఇద్దరు సోదరులు భుజంపై మోసుకుంటూ ఏకంగా 5 కిలోమీటర్లు నడిచిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అయింది.

లఖీంపూర్ ఖేరీ జిల్లాలోని పాలియాలో శివానీ అనే బాలిక తన ఇద్దరు సోదరులతో కలిసి నివసిస్తూ 12వ తరగతి చదువుతోంది. రెండు రోజుల కిందట శివానీ టైఫాయిడ్ బారినపడింది. ఆమెను సోదరులు స్థానిక వైద్యుడికి చూపించగా మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రికి తరలించాలని సూచించారు. కానీ కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల కారణంగా పాలియాలోని రోడ్లన్నీ కొట్టుకుపోయాయి. శారదా నది ఉప్పొంగడంతో జిల్లా కేంద్రంతో సంబంధాలు తెగిపోయాయి. వాహన రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈలోగా ఆమె పరిస్థితి విషమించింది. ఆసుపత్రికి తీసుకెళు ్తండగానే దారిలో మరణించింది. దీంతో ఇక చేసేదిలేక సోదరులు విలపిస్తూనే ఆమె మృతదేహాన్ని 5 కిలోమీటర్లమేర భూజాన మోసుకుంటూ తిరిగి ఇంటికి తీసుకెళ్లారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఓ వ్యక్తి తీశాడు. ఆ వీడియోలో రైలు పట్టాల పక్క నుంచి సోదరి మృతదేహాన్ని అన్నలిద్దరూ తీసుకెళ్లడం కనిపించింది. ఆ పరిసర ప్రాంతాలను వరద ముంచెత్తినట్లు ఉంది. ఈ వీడియోను చూసన నెటిజన్లు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో అధికార వ్యవస్థ ఇలా పనిచేస్తోందని ఓ యూజర్ విమర్శించారు.

# ఎదుగుదలను జీర్ణించుకోలేకనే..!కుట్రలు పన్నారు..

## నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు ముకుమ్మడి రాజనామా..

- పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘించి నూతన కమిటీ ఏర్పాటుకు నిరసనగా రాజీనామా..
- ఎదుగుదలను ఓర్వలేకనే, రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ స్థాయి నాయకులు కుట్రలు..
- పదవికి మాత్రమే దూరమవుతున్న.. ప్రజలకు కాదు..! ఆకుల సతీష్ ఆసక్తికర వ్యాఖ్యలు..



నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు రాజీనామా..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 12:** నిజాంపేట్ కార్పొరేషన్‌లో బీజేపీ పార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా..! రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ స్థాయి నాయకలు కొందరు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆకుల సతీష్ అన్నారు.. మూకుమ్మడి రాజీనామా చేసిన,అధ్యక్ష, కమిటీ సభ్యులు అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు.. ఆకుల సతీష్ మాట్లాడుతూ..! కార్పొరేషన్‌లో చురుగ్గా పనిచేస్తూ కొనసాగుతున్న పార్టీ కమిటీని నిర్వీర్యం చేసేందుకు..! కుట్రలు పన్నారని ఆరోపించారు .. ఎలాంటి సమావేశం నిర్వహించకుండానే 9 జూలై 2024న..! మూడు గ్రామాలకి గ్రామ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంపై నిజాంపేట్ కార్పొరేషన్ కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది.. అయినప్పటికీ పట్టించు కాకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆకుల సతీష్ మరియు కమిటీలో వివిధ బాధ్యతలో ఉన్న నాయకులు తమ పదవులకు రాజీనామా చేశారు.. కార్పొరేషన్‌లో పార్టీ ఎదుగుదలను ఓర్వలేని రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ స్థాయి నాయకులు ఈ విధంగా వ్యవహరించడం, ఆ పార్టీ పెద్దలు విచారణ జరిపించాలని అన్నారు..!

### ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలి..

ప్రతిపక్ష ప్రజా ప్రతినిధికి లబ్ధి చేకూర్చే విధంగా పార్టీలో తీసుకునే నిర్ణయాలు.. బీజేపీని నిర్వీర్యం చేయడానికే అంటూ ఆరోపణలు చేశారు.. కొందరు సీనియర్ నాయకుల వ్యవహార శైలిపై రాష్ట్ర, కేంద్రపార్టీ పెద్దలు దృష్టి సారించి..! ఇలాంటివి పునరావృత్తం కాకుండా చూడాలని అన్నారు.. సంస్థాగత ఎన్నికలు జరిగే వరకూ కార్పొరేషన్ కమిటీని కొనసాగించాలని మరియు రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కార్పొరేషన్‌లో గ్రామ కమిటీల అధ్యక్షుల నియామకం రద్దు చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి గొల్ల కృష్ణ, రాష్ట్ర మైనార్టీ మోర్చా ప్రముఖ అమలేశ్వరి, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కాశి,సెక్రటరీ అరుణ్ రావు, కోశాధికారి శ్రీనివాసరావు, సోషల్ మీడియా కో-కన్వీనర్ విజయ్ కుమార్, తిలోక్,ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాము, మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత రెడ్డి, ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ ముఖేష్, ఉపాధ్యక్షులు కుమార్ గౌడ్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సతీష్ కృష్ణ , పట్నాయక్, డివిజన్ అధ్యక్షులు మాధవరావు, ప్రదీప్ కుమార్, ఎల్ల స్వామి, శ్రీనివాస్, హనుమయ్య, చిరంజీవి, మోక్షశ్రీ,, నరోత్తం రెడ్డి ,వెంకటేష్, కృష్ణ, జి రాజేష్ వరుణ్ రెడ్డి నవీన్, సందీప్, యాకూబ్, సుధాకర్, మహేష్ ,అనునియ తదితరులు తమ బూత్స్ డివిజన్ అధ్యక్షులు బాధ్యతలకు రాజీనామా సమర్పించడం జరిగింది..

# చంద్రబాబు మళ్లీ సీఎం కావడం ఆనందంగా ఉంది

**చంద్రబాబు తన రాజకీయ గురువు అన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే**

**తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వెల్లడి**

**చంద్రబాబును కలిశాకే పార్టీ మారుతున్నాననే ప్రచారంలో వాస్తవం లేదని వెల్లడి**

**భయపడేందుకు తాము చిన్నపిల్లలం కాదంటూ కేటీఆర్ కు కౌంటర్**



**హైదరాబాద్ పెన్ పవర్:** తన రాజకీయ గురువు చంద్రబాబు నాయుడు మరోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కావడం తనకు ఆనందంగా ఉందని తెలంగాణలోని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని వెల్లడించారు. ఆయన శుక్రవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

ఆనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... స్వామి వారి దర్శనం అనంతరం తాను కీలక నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు. చంద్రబాబు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి గురించి నిత్యం పరితపించే వ్యక్తి అని కితాబునిచ్చారు.

**రేవంత్ రెడ్డికి మా అవసరం లేదు**

రేవంత్ రెడ్డికి స్పష్టమైన మెజార్టీ ఉందని, వారికి తమ అవసరం లేదన్నారు. కేవలం నియోజకవర్గ సమస్యల కోసమే తాను అధికార పార్టీలో చేరుతున్నానన్నారు. చంద్రబాబును కలిసిన తర్వాతే తాను పార్టీ మారాలనే నిర్ణయం తీసుకున్నాననే ప్రచారాన్ని ఆయన కొట్టి పారేశారు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగు రాష్ట్రాల బాగు కోరుకుంటారన్నారు. చంద్రబాబు తన రాజకీయ గురువు కావడంతో కలిశానన్నారు.

ఈరోజు సాయంత్రం ఏడు గంటలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వెల్లడించారు. తన నియోజకవర్గ అభివృద్ధి కోసమే అధికార పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. తన నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని... వాటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రిని కలిశానన్నారు. అధికార పార్టీలో ఉంటే సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్**

గతంలో కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి కోసం పని చేశామన్నారు. ఎవరి పైనా బురదజల్లేది లేదని స్పష్టం చేశారు. భయభ్రాంతులకు గురిచేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ చేర్చుకుంటోందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. భయపడటానికి తాము చిన్నపిల్లలం కాదన్నారు. తమకు ఎక్కడా ఒత్తిడి లేదని, తమ ఇష్ట ప్రకారమే కాంగ్రెస్‌లోకి వెళు తున్నామన్నారు.

ఇంకా ఎవరైనా పార్టీ మారుతారా? అనే అంశంపై తనకు స్పష్టత లేదన్నారు. రేవంత్ రెడ్డి యువకుడు... తెలివైనవాడు... ప్రజాసమస్యలు తెలిసినవాడు... మరో 10 ఏళ్లు అధికారంలో ఉంటాడని విశ్వాసం వ్యక్తం చేశారు. అందుకే తన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చుననే తాను వెళుతున్నానన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తనకు ముఖ్యమంత్రి మంచి గౌరవం ఇస్తాడని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రితో తనకు మంచి సాన్నిహిత్యం ఉందని, అందరూ బాగుండాలని కోరుకునే వ్యక్తి ఆయన అన్నారు.

## పోడెం వీరయ్య కి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ బోటానికల్ గార్డెన్ నందు తెలంగాణ రాష్ట్ర అడవి అభివృద్ధి సంస్థ చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన శ్రీ పోడెం వీరయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జావీద్..ఈ కార్యక్రమంలో వైరా టీపిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,అబ్దుల్ రషీద్,ఉన్నాం రాజశేఖర్,మంకిన వాసు,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పమ్మి అశోక్, తదితరులు పాల్గొన్నారు.. అనంతరం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు..

## వేతనాలు చెల్లించకుంటే నిరవధిక సమ్మె తప్పదు

● డి ఈశ్వర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు



**హైదరాబాద్ పెన్ పవర్:**శుక్రవారం గ్రామపంచాయతీ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పెంట్లవెల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ వెంకటస్వామి కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్లకు 10 నెలల నుండి వేతనాలు ఇవ్వకుంటే వారు ఎలా జీవనం కొనసాగిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చాలీ,చాలని వేతనాలతో వెట్టిచాకిరి చేయించుకుంటూ వారి కడుపులు మాడుతున్న ఎందుకు కార్మికులకు వేతనాలు ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదల బతుకులతో పాలకులు నిర్లక్ష్యం చేయడం దుర్మార్గం అన్నారు. పది రోజులలో పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. కార్మికులకు సబ్బులు, నూనెలు, మాస్కులు గ్లౌజులు ఈఎస్ఐ, పిఎఫ్,సౌకర్యం కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ,అధ్యక్షులు కృష్ణయ్య, నాయకులు రాము, లక్ష్మి, చందు, ఈశ్వర్, చెన్నమ్మ, కాసిం, మాబు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# విద్యను అభ్యసించడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలి.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.



**హైదరాబాద్ పెన్ పవర్:**సంపూర్ణత అభియాన్ లో భాగంగా శుక్రవారం ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయం ను శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు ముందుగా జూనియర్ కళాశాల పరిసరాలను, భవనాన్ని పరిశీలించి, కళాశాల ఆవరణలో గడ్డి మరియు పిచ్చి మొక్కలు ఉండటం గమనించి, కళాశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచాలని గడ్డి మరియు పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు. కళాశాల భవనం మరియు విద్యుదీకరణ పనులు, మంచినీటి సౌకర్యం, తరగతి గదుల ఫ్లోరింగ్, తలుపులు, రంగులు మరియు తదితర అన్ని మౌలికలు సదుపాయాలు కల్పించడాని కి కావలసిన ప్రతిపాదనలు సమర్పించ వలసిందిగా పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస రావుని ఆదేశించారు. కళాశాల ఆవరణలో వాలీబాల్, షటిల్ కోర్టులు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని మరియు విశాలమైన ఆవరణంలో మునగ, చింత,ఉసిరి,వెలగ మరియు కరివేపాకు చెట్లను నాటాలని సూచించారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణం లో విద్య నభ్యసించడానికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కళాశాల ఆవరణలో ఉన్న కోణా కార్పస్ చెట్లను తొలగించాలని ఆదేశించారు. కళాశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు ఒకేషనల్ తరగతులలో కావలసిన పరికరాలు అమర్చి తగిన శిక్షణ ఇవ్వవలసిందిగా ఆదేశించారు.

అనంతరం ములకలపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను పరిశీలించారు కళాశాల విద్యార్థినిల తో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న ఆహారం మరియు మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాలలోని మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఆదేశించారు. సెకండ్ ఇయర్ ఎం పి హెచ్ ఎస్ తరగతి గదిలో కలెక్టర్ వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ నర్సింగ్ కోర్సు చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఉపాధి దొరుకుతుందని, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థిని లు శ్రద్ధగా విద్య నభ్యసించాలని సూచించారు. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్స్ లో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించిన పి సౌమ్య అనే విద్యార్థినిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ములకలపల్లి తాసిల్దార్ పుల్లారావు, ఎండిఓ భారతి, ఎంఈఓ శ్రీరామ్ మూర్తి, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ సక్కుబాయి మరియు కేజీవీబీ అధికారి అన్నామని తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ప్రీతం కు శుభాకాంక్షలు తెలిపిన .చేగుంట మండల్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ.కొండి.శ్రీనివాస్



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన అన్న ప్రీతం కు శుభాకాంక్షలు తెలుపుతూ చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్ మాట్లాడుతూ. తెలంగాణ త్యాగాల. పులిబిడ్డ మా ప్రియతమ నాయకుడు ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర.చైర్మన్. ప్రీతం అన్నకు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలుపుతూ. వారు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రతి ఒక్క ఎస్సీ కార్పొరేషన్ వచ్చే నిధులు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలని వారిని కోరడం జరిగింది మరొక సారి ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా . వారికి శుభాకాంక్షలు.. మరియు వారికి కృతజ్ఞతలు.

## బదిలీపై వెళ్లిన ఎస్సైని సన్మానించిన సీఐ



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజపేట ఎస్సైగా చక్కటి విధులు నిర్వర్తించిన సుధాకర్ రెడ్డి బదిలీ కాగా శుక్రవారం యాదగిరిగుట్ట రూరల్ సిఐ కొండలరావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్, ఏఎస్ఐ ప్రకాష్, ఇతర పోలీసు బృందం పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ గా బాధ్యులు చేపట్టిన ప్రీతం కు శాలువాతో సత్కరించిన దుబ్బాక ఇంచార్జ్



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నగరి ప్రీతం గారినీ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు మరియు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), దుబ్బాక మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇస్తారి గల్ల మల్లేశం, నాయకులు చెక్కపల్లి పద్మయ్య కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు..

# నైనీ బొగ్గు బ్లాకు ప్రారంభానికి సహకరించండి.

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.
- నైనీ బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తాం.
- ఒడిశా సీఎం మోహన్ చరణ్ మంజీ
- వెంటనే చర్యలు చేపట్టండి అంటూ అధికారులకు ఒడిస్సా సీఎం ఆదేశాలు.
- నైని బొగ్గు గనులను సందర్శించిన డిప్యూటీ సీఎం.
- అభివృద్ధి పనుల ప్రారంభం, నిర్మాణాలు, నిర్వాసితులకు పరిహారం పై అధికారులకు సూచనలు
- స్థానిక ఎమ్మెల్యే, నిర్వాసితులతో డిప్యూటీ సీఎం సమావేశం.
- తెలగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో నైనీ బొగ్గు ఉత్పత్తి సాకారం.
- పర్యటనలో పాల్గొన్న ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్



**హైదరాబాద్ పెన్ పవర్:**2015 లో సింగరేణి కేటాయించిన ఒరిస్సా రాష్ట్రం అంగుల్ జిల్లాలోని నైని బొగ్గు గనుల్లో తవ్వకాలు చేపట్టడానికి సహకరించాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఒడిస్సా సీఎంను కోరగా

ఆయన వెంటనే స్పందించారు. నైనీ బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తామని ఒడిస్సా సీఎం భరోసా ఇవ్వడం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర ఉన్నతాధికారులకు వెను వెంటనే ఆదేశాలు జారీ చేశారు. నైని బ్లాక్ లో సింగరేణి కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని కోరేందుకు శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారుల బృందంతో కలిసి ఒడిస్సా సీఎంను ఆ రాష్ట్ర సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణికి బొగ్గు బ్లాకుల ఆవశ్యకతను వివరించారు. 2017 లోనే సింగరేణికి నైని గనులను కేటాయించారు తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాలకు సంబంధించి గత ప్రభుత్వం లో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద జోషిని కలిసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని వివరించారు. నాడు అందచేసిన వినతి పత్రాల ను అందజేశారు. తాడిచర్ల బ్లాక్, నైని బ్లాక్ లకు సంబంధించిన అడ్డంకులను తొలగించాల్సిందిగా గతంలోనే విజ్ఞప్తి చేసినట్టు వివరించారు. నైనీ బ్లాకు లో గనుల తవ్వకానికి పారిశ్రామిక, పర్యావరణ అనుమతులు సైతం వచ్చాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఒడిస్సా సీఎంకు వివరించారు. అటవీ, ప్రైవేటు భూములను సింగరేణికి బదలాయించాల్సన అంశం పెండింగ్లో ఉంది, ఈ సమస్య పరిష్కారం అయితే సింగరేణి తవ్వకాలను ప్రారంభిస్తుందని వివరించారు. నైని బ్లాక్లో తవ్వకాలు చేపట్టడం మూలంగా ఒరిస్సా రాష్ట్ర యువకులకు పెద్ద సంఖ్యలో ఉపాధి, పన్నుల రూపంలో 600 కోట్ల వరకు ఒరిస్సా సర్కార్ కు ఆదాయం సమకూరుతుందని వివరించారు. దేశంలో విద్యుత్ సరఫరా సమస్యను పరిష్కరించడానికి, ప్రభుత్వ సంస్థ సింగరేణి మనుగడకు నైనీ బొగ్గు గనులు అత్యంత ఆవశ్యకమని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ మేరకు అన్ని వివరాలతో కూడిన లేఖను ఒడిస్సా సీఎంకు అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విన్నపం తో ఒడిస్సా సీఎం వెంటనే స్పందించారు. నైని బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి బృందానికి స్పష్టం చేశారు. భూముల బదలాయింపు, విద్యుత్తు, రహదారుల సమస్యలను వెను వెంటనే పరిష్కరించాలని స్థానికంగా ఉన్నత అధికారులకు ఒడిస్సా సీఎం ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో సింగరేణి సంస్థ ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తిని వీలైనంత త్వరలోనే ప్రారంభించే అవకాశాలు నెలకొన్నాయి.

నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తికి ఆలస్యం కలిగిస్తున్న అంశాలపై ఒడిస్సా సీఎంతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ పనులు వెంటనే పూర్తయినట్లైతే మరో మూడు నెలల్లోపే సింగరేణి సంస్థ నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభిస్తుందని, దీనికి పూర్తి సహకారం అందించాల ని కోరారు. దీనికి ఒడిశా ముఖ్యమంత్రి పూర్తి సానుకూలంగా స్పందిస్తూ ఈ అంశాల పై తక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నైని బొగ్గు బ్లాక్ ప్రారంభానికి సంబంధించి
ఐదు అంశాలు ప్రధానమైనవి ఇలా ఉన్నాయి...

ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగే నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి సంస్థకు గొప్ప వరం లాంటిది. 2015 లో ఈ బొగ్గు బ్లాక్ ను సింగరేణి సంస్థకు కేంద్ర బొగ్గు శాఖ కేటాయించినప్పటి కీ పలు రకాల అనుమతుల విషయంలో ఇప్పటివరకు తీవ్ర జాప్యం జరిగింది. సింగరేణి సంస్థ నుండి ఎటువంటి లోపం లేకుండా ఎప్పటికప్పుడు కావలసిన పత్రాలను సమర్పించడం, చెల్లించాల్సిన సొమ్మును జమ చేయటం జరుగుతూనే ఉంది.. ఈ నేపథ్యంలో గని అటవీ భూమి సేకరణకు సంబంధించి స్టేజీ-1 ,స్టేజీ-2 అనుమతులు కూడా లభించాయి. 1. స్టేజీ -2 అనుమతుల్లో భాగంగా సింగరేణి సంస్థకు కేటాయించిన 783.27 హెక్టార్ల అటవీ భూమినీ సింగరేణికి కేటాయించే ముందు ఆ స్థలంలో ఉన్న చెట్ల లెక్కింపు జరగాల్సి ఉంది. చెట్ల లెక్కింపు తర్వాత ఆ చెట్లను తొలగించి భూమిని సింగరేణి సంస్థకు ఆ రాష్ట్ర అటవీశాఖ అప్పగించాల్సి ఉందని, కనుకు తక్షణమే ఒడిశా రాష్ట్ర అటవీ శాఖ ఈ పనిని పూర్తి చేసి భూమిని అప్పగించేలా ఆదేశించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

2. 2. నైనీ బొగ్గు బ్లాక్ కు సంబంధించి ఒక గ్రామాన్ని తరలించాల్సి ఉండగా ఆ గ్రామస్తులకు చెల్లించాల్సిన ఆర్ అండ్ ఆర్ తదితర అంశాలపై చర్చించడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రిహాబిలిటేషన్ కమిటీ సమావేశం జరగవలసి ఉంది. దీనిని తక్షణమే నిర్వహించాలని, కమిటీలో నిర్ణయించిన పునరావాస కార్యక్రమాలను మరియు ఈ ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలను సింగరేణి సంస్థ చేపడుతుందని వివరించారు. దీనికి కూడా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

3. 3. నైనీ బొగ్గు బ్లాక్ కు మొత్తం 912.79 హెక్టార్ల భూమి అవసరమైనప్పటికీ దీనిలో ప్రభుత్వ భూమి కేవలం 17.69 హెక్టార్లు మాత్రమే. ఈ భూమిని కూడా తక్షణమే సింగరేణి సంస్థకు బదలాయిస్తూ నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది.

4. 4. నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఉత్పత్తి అయ్యే బొగ్గును అతి సమీపంలో ఉన్న జరపడ అనే రైల్వే సైడిరగ్ ద్వారా రవాణా చేయాలని సింగరేణి సంస్థ నిర్ణయించింది. దీనికి సంబంధించి రవాణా కాంట్రాక్టు కూడా ఖరారు చేసింది. అయితే నైనీ బొగ్గు బ్లాక్ కు పక్కనే ఉన్న చండీ పడ అనే గ్రామం నుండి జరపడ సైడిరగ్ వరకు ఉన్న ఇరుకు ఆర్ అండ్ బి రోడ్డును విస్తరణ జరిపి మరియు బలోపేతం చేపట్టవలసి ఉంది. దీనికి సంబంధించి సంస్థ ఇప్పటికే 35.23 కోట్ల రూపాయలను ఆర్ అండ్ బి శాఖకు చెల్లించింది. అయిన పనులు ప్రారంభం కాలేదు. కనుక ఈ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కోరారు. దీనికి కూడా ఒడిశా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

5. 5. నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తి జరగాలంటే హై టెన్షన్ విద్యుత్ అవసరం ఉంది. దీనికి సంబంధించి జరపడ నుండి చండి పడ వరకు హై టెన్షన్ విద్యుత్తు లైను నిర్మాణం కోసం సింగరేణి సంస్థ ఇప్పటికే 9.35 కోట్ల రూపాయలను 2022 సంవత్సరంలోనే చెల్లించి ఉంది. ఈ పనులు కూడా ఇంకా ప్రారంభం కాలేదు. కనుక వెంటనే ఈ విద్యుత్తు లైను నిర్మించి ఇవ్వాలని కోరడం జరిగింది. 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కర్మాగార ఏర్పాటుకు సహకరించండి నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఉత్పత్తి అవుతున్న బొగ్గును సింగరేణి థర్మల్ విద్యుత్ ఉత్పాదనకు వినియోగించాలన్న నిబంధన ఉన్న కారణంగా నైనీ బ్లాకుకు సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో 1600(2ఐ800) మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల కేటాయింపు మరియు ఇతర అనుమతులు కూడా మంజూరు చేయాలని ఇదే సమావేశంలో శ్రీ భట్టి విక్రమార్క కోరగా దానికి కూడా ఒడిశా ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించారు. పై అంశాలపై ఒడిశా ముఖ్యమంత్రి అక్కడే ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇతర శాఖల ఉన్నతాధికారులను తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర విద్యుత్ శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ఇంధన శాఖా ఓ.యస్.డి సురేందర్ రెడ్డి సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్, పా ఎన్ వి కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### నైని బొగ్గు గనుల బ్లాక్ ను సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లులి

స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే అగస్తి.

బొగ్గు గని ప్రారంభానికి పలు సూచనలు చేసిన డిప్యూటీ సీఎం, స్థానిక ఎమ్మెల్యే, నిర్వాసితులతో భేటీ పూర్తి సహకారం అందిస్తామన్న ఆ ప్రాంత ఎమ్మెల్యే అగస్తీ బెహరా.

ఒడిస్సా రాజధాని భువనేశ్వర్ లో ఆ రాష్ట్ర సీఎం మోహన్ మాంజీ తో భేటీ ముగిసిన అనంతరం.. 140 కిలోమీటర్ల దూరంలోని నైనీ ప్రాంతానికి డిప్యూటీ సీఎం రోడ్డు మార్గంలో తన బృందంతో కలిసి పర్యటించారు. దాదాపు 950 హెక్టార్లలో ఏర్పాటు చేయనున్న నైనీ బొగ్గు బ్లాకు ప్రదేశాన్ని, ఆ ప్రాంతానికి ఉన్న రోడ్డు రవాణా సౌకర్యాలు తదితర అంశాలను స్వయంగా పరిశీలించడం భట్టి విక్రమార్క మల్లు పర్యటన ఉద్దేశం. ప్రాజెక్టుకు సంబంధించిన విషయాలను సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ వివరించారు. ఏడాదికి కోటి టన్నుల బొగ్గును ఇక్కడి నుండి ఉత్పత్తి చేయవచ్చని, నాణ్యమైన బొగ్గు ఇక్కడ లభిస్తుందని, సింగరేణి సంస్థకు ఇది ఒక వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు బ్లాకు విస్తరించి ఉన్న అసెంబ్లీ నియోజకవర్గ (ఛెండిపడ) ఎమ్మెల్యే అగస్తి బెహరా కూడా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రిని కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అగస్తి భట్టి విక్రమార్కకు స్వాగతం పలికారు. సింగరేణి సంస్థ చేపట్టనున్న నైనీ బొగ్గు బ్లాక్ కు తన తరఫున తన నియోజకవర్గ ప్రజల తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ చేపట్టే మైనింగ్ వల్ల స్థానికులకు ఉపాధితో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ, డివిడెండ్ రూపంలో కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని భరోసా ఇచ్చారు. ఎక్కడ భవనాలు నిర్మించాలి, మౌలిక సదుపాయాల కల్పన, నిర్వాసితులకు పరిహారం చెల్లింపు తదితర అంశాలను నైనీ ప్రాంతంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నిర్వాసితులతో డిప్యూటీ సీఎం చర్చించారు.

# వేణుగోపాల స్వామి దేవాలయంలో ఘనముగా భజనలు కుంకుమ పూజ




**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కుదునూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ కో–ఆర్డినేటర్ కర్నాటి.రామకృష్ణారెడ్డి ఖమ్మం వారి ఆధ్వర్యంలో ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్ర మాలను ధర్మాచార్యులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు మూడు రోజులుగా భజనలు నిర్వహించారు. ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్ర మంలో భాగంగా కుదునూరు వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో ముందుగా రేగుబల్లి భజన బృందం చే అంగరంగ వైభవంగా భజన నిర్వహించారు.అనంతరం ఆషాడ మాసం శుక్రవారం వేద పండితులు మాగి విశ్వనాథ శర్మ మహిళలచే కుంకుమ పూజ జరిపించారు. పూజ అనంతరం భక్తులు తీర్థ ప్రసాదములు స్వీకరించి వేద పండితులు భక్తులకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాకులు నల్లపు శేషగిరిరావు, ధర్మాచా ర్యులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు శ్రీధర్ జనార్దన్ రావు,తోట విష్ణు మూ ర్తి,ఎడారి వెంకట రాజు, ఐనావోల శ్రీనివాసరావు,మహిళా భక్తులు రేగుబల్లి భజన కళాకా రులు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో పోలీసుల ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నాం



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆత్మకూర్(ఎం)ప్రెస్ క్లబ్ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ
హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ వాయిదా వెయ్యాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే దానిని న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్ ను పోలీసులు వ్యవహరించే తీరును దారుణమని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆత్మకూర్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు అన్నారు, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్యవహరించి, వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించి పోలీసు స్టేషన్లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు.
ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులపై ఇలాంటి దౌర్జన్యాలు జరగకుండా అరికట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేయు మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి,టిజేయు మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్,టీజేయు మండల ఉపాధ్యక్షుడు ఎస్కే అజీజ్, టీజేయు మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్,టీజేయు మండల సహాయ కార్యదర్శి బాలగంగాధర్,టీజేయు కోశాధికారి కట్టెకోల రమేష్,టిజేయు మహిళా కార్యవర్గ సభ్యురాలు దంతూరి సుమలత,గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కరించాలి.

- కోర్టు డ్యూటీ అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి.
- జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, స్టేషన్ రైటర్స్,కంప్యూటర్ ఆపరేటర్స్ తో సమావేశాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**హైదరాబాద్ పెన్ పవర్:**కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు, రైటర్లు,టెక్ టీం ఆపరేటర్ల తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. న్యాయాధికారుల తో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు.ఏవైనా సందేహాలు తలెత్తితే డీసీఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కేసు నమోదు అయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతి విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు. ఆన్లైన్లో పొందుపరిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటీ సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు.నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు.
ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహామాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,భద్రాచలం సీఐ సంజీవరావు, దుమ్ముగూడెం సీఐ అశోక్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సీఐ కరుణాకర్, 3టౌన్ సీఐ శివప్రసాద్, ఇల్లందు సీఐ సత్యనారాయణ, అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి మరియు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ కు చేగుంట మాడల్ స్కూల్ నుంచి 22 మంది ఎంపిక




**హైదరాబాద్ పెన్ పవర్:**చేగుంట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నుంచి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ఎక్సామ్ 2023-24 సంవత్సరానికి తెలంగాణ మోడల్ స్కూల్ చేగుంట కు చెందిన 22 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి,యన్.యం.యం. ఎస్ ఇంచార్జీ పల్లి పూర్ణయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 61మంది ఎంపికవ్వగా, చేగుంట మోడల్ స్కూల్ నుండే 22 మంది ఎంపికవ్వడం హర్షనీయమని వారు తెలిపారు.ఎంపికైన వారు.కయ్య హరికిరణ్, బండి శ్రేనిక్, న్యాలపల్లి వైష్ణవి, చింతకుల భరత్ కుమార్,ల్యగల ఆదిత్య,మ్యాకల నాగప్రియ, మాడేగల అభినయ,పంపరి ప్రనీత, అలిన హురేన్,మామిండ్ల మేఘన, మామిండ్ల వర్షిత్,పరామగోని రచన,పుట్ట ప్రణతి, మిట్టపల్లి ఇందు,నేనావత్ ఐశ్వర్య, కుర్ర కార్తీక్,మాలోత్ వరుణ్ సందేశ్, దాసరి హారిక,ఇంద్రకాంతి శృతి, బాలస్తి అష్మితరాజ్, బుచ్చన్నగారి శ్రీనాథ్, చైతన్య పవార్ ఎంపికయ్యారు.వీరందరికి కేంద్ర ప్రభుత్వం ప్రతినెలా 1000/- ఉపకార వేతనం వచ్చే నాలుగు సంవత్సరాల వరకు అందిస్తుది. వీరి ఎంపికపట్ల హర్షం వ్యక్తం చెసినవారిలో వైస్ ప్రిన్సిపాల్ గౌస్,సుదీష్నా, లక్ష్మి ప్రసన్న, సువర్ణ, రమేష్, అనిత, దీప్తి, వినోద, వెంకటేష్, రఘుమోహన్, మధు ఉన్నారు.

# సాదనపల్లి సతీష్ ఆధ్వర్యం లో సీపీఐ పార్టీ లో భారీ చేరికలు.

**హైదరాబాద్ పెన్ పవర్:**శుక్రవారం భద్రాచలం సిపిఐ డివిజన్ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి షాబీర్ ఫాష మరియు డివిజన్ కార్యదర్శి రావులపల్లి రవి కుమార్ సమక్షం లో పట్టనానికి వచ్చిన న్యాయవాది సాధనపల్లి సతీష్ అధ్వర్యంలో వివిధ పార్టీలకి చెందిన సుమారు 100 మందీ సీపీఐ పార్టీ లో చేరారు. వీరిని పార్టీ నాయకులు పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా సాధన పల్లి సతీష్ మాట్లాడుతు.. రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ పార్టీ చేస్తున్న పోరాటాలు,ఉద్యమాలు నాచి పార్టీ లో చేరడం జరిగింధన్నారు.
ఈ కార్యక్రమంలో పితాని మనసే, చిట్టిపోతుల కృష్ణయ్య, కుక్కిరేణి అశోక్ కుమార్, కంభం మెట్టు శ్రీనివాస్, చీదరగడ్డ శేఖర్, పసుపులేటి నాగు, నారపొంగ యేసు, ఎండి వలి, విద్యాసాగర్, శంకర్ తధితరులు పోల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆత్మకూరు మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో శానిటేషన్ మరియు డ్రై డే సందర్భంగా పారిశ్యుద్ధం , పరిశుభ్రత మీద స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గ్రామాలు అన్ని పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక అధికారులను నియమించి గ్రామల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది అని అన్నారు . గ్రామ పంచాయతీ కార్మికుల సహకారంతో ప్రతి రోజు వాడ వాడలను శుభ్రం చేస్తూ చెత్త చెదారం లేకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని అన్నారు . మోరీలల్లో ప్లాస్టిక్ కవర్లు వెయ్యొద్దు అని ప్రజలను కోరారు . సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి ఆరోగ్య ఇబ్బందులు అనిపించిన వెంటనే స్థానిక ఏ ఎన్ ఎం , ఆశా కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు . గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు . ప్రతి ఒక్కరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కట్టెకోలా సత్తయ్య గౌడ్ , పంచాయతీ కార్యదర్శి నరేందర్ , కందడి అనంత రెడ్డి , జోగు దేవయ్య , ఆశా కార్యకర్తలు హేమలత , నవ్య , శశిరేఖ , అంగన్వాడి టీచర్ అక్తర్ బేగం , కిష్టయ్య , ఇస్తారి , నరేందర్ , గ్రామ పంచాయతీ సిబ్బంది , గ్రామ ప్రజలు తదితరులు

# నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ముట్టడించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలి
- హాస్టల్ విద్యార్థులకు తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలి
- విద్యార్థులకు నూతన హాస్టల్ బిల్డింగులు నిర్మించాలి
- విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం తారా సింగ్ నాయక్



**హైదరాబాద్ పెన్ పవర్:**నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనీ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు విద్యార్థులు శుక్రవారం భారీ ర్యాలీతో కలెక్టరేట్ ముట్టడించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం. తారా సింగ్ నాయక్ మాట్లాడుతూ కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉన్నత విద్య అంధకారంలోకి నెట్టబడిందన్నారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన అనంతరం టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించిన పేద విద్యార్థుల చదువులపై చిన్నచూపు చూపిందన్నారు పేద విద్యార్థులు అందులో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సామాజికంగా వెనకబడ్డ విద్యార్థులు ఉన్నత చదువులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుతుందన్నారనీ గత ఆరేళ్ల నుంచి విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ చెల్లించకపోవడంతో పేద విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని వారు తెలిపారు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాక చదును మధ్యలోనే మానేసే దుస్థితి ఏర్పడిందనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని వీరికి సంవత్సరానికి మూడు వేల కోట్లు అవసరం కాగా గత ఆరు సంవత్సరాల నుంచి 8214 కోట్ల బకాయిలు ఉందన్నారు విద్యార్థులు ఆందోళన చేసేటప్పుడు ప్రభుత్వం టోకెన్లు దారి చేయడం తప్ప ట్రెజరీల నుంచి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల కాకపోవడం సిగ్గుచేటు అనీ ఆయన ప్రభుత్వం పై మండిపడ్డారు ప్రభుత్వ పాలకులు మారిన విద్యార్థుల జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేసి కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని ఖాళీగా ఉన్న లక్షల పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కూలిపోతున్న స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్లే విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని వారు మాట్లాడుతూ తెలిపారు తక్షణమే జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మించాలని నూతన విద్య సంవత్సరం ప్రారంభమై నెల గడిచిన హాస్టల్ విద్యార్థులకు ఇప్పటివరకు నోట్ బుక్స్ ఇవ్వలేని పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వారు విమర్శించారు అనేక ఇబ్బందులకు విద్యార్థులు గురవుతున్నారని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తక్షణమే హాస్టల్లో దుప్పట్లు ప్లేట్లు గ్లాసులు నోట్ బుక్స్ పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండి సయ్యద్ ఉపాధ్యక్షులు రాజేష్ గణేష్ శివ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా భాధ్యతలు చేపట్టిన మనాల మోహన్ రెడ్డి..






- కష్టపడి పనిచేసిన వారిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది..
- హర్షం వ్యక్తం చేస్తున్న మానాల గ్రామస్తులు..

**హైదరాబాద్ పెన్ పవర్:**నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి హైదరాబాద్ లోని సహకార యూనియన్ కార్యాలయంలో పూజలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, యంయల్ సి లు జీవన్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, మాజీ ఎంపీ, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఏఐసీసీ అబ్జర్వేర్ రోహిత్ చౌదరి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహీర్ బిన్ హందాన్, అగ్రో ఇండస్టిక్ చైర్మన్ బాలరాజు మార్క్ ఫెడ్ చైర్మన్ మర గంగారెడ్డి, గడుగు గంగాధర్, నగేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, నిజామాబాద్ నగర అధ్యక్షులు కేశ వేణు, వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షుడు కొమురయ్య, బాల్కొండ సునీల్ రెడ్డి, ఆర్మూర్ వినయ్ రెడ్డి, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు వచ్చి మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వచ్చిన నాయకులు మాట్లాడుతూ.. కష్టపడి పనిచేసిన వారిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని అందుకు మోహన్ రెడ్డి నిదర్శనం అని తెలిపారు. పార్టీ కష్టకాలంలో మోహన్ రెడ్డి పార్టీ జెండాను భుజాలపై మోస్తూ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకున్నారని, పీసీసీ చీఫ్ గా రేవంత్ రెడ్డి నియమితులవగా తన వంతుగా పూర్తి మద్దతు తెలిపారని వారు అన్నారు. మోహన్ రెడ్డి కి ఇంత గౌరవం దక్కింది అంటే అది ఆయన పడ్డ కష్టమని, పార్టీ కోసం పడ్డ కష్టమని అదేవిధంగా పెద్దలు సుదర్శన్ రెడ్డి ఎల్లప్పుడూ మోహన్ రెడ్డికి అండగా నిలబడ్డారని అన్నారు.

– సహకార రంగాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తా...

– సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి..

సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇందుకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ పెద్దలు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, జీవన్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ లకు పత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని. నా మీద నమ్మకంతో నాకు ఇచ్చిన సహకార రంగాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన వివిధ మండల్లల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

– చేపట్టిన పదవులు –

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పీఠం తొలిసారి బాల్కొండ నియోజక వర్గానికి దక్కింది. నియోజకవర్గంలోని మారుమూల గ్రామమైన మానాలకు చెందిన మోహన్ రెడ్డి డీసీసీ అధ్యక్షునిగా ఎంపిక చేయడంతో బాల్కొండ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కమ్మర్పల్లి మండలంలో కొనసాగిన మానాల జిల్లాలు, మండలాల పునర్విభజనలో భాగంగా రాజన్న సిరిసిల్లా జిల్లాకు. మారింది. అలాగే కమ్మర్పల్లి మండలం నుంచి కొత్తగా ఆవిర్భవించిన రుద్రంగి మండలంలో విలీనమైంది. అయితే నిజామాబాద్ లో స్థిరపడిన మానాల మోహన్ రెడ్డికి జిల్లా రాజకీయాల్లో క్రియా శీలకపాత్ర పోషిస్తూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు విధేయునిగా ఉన్నారు. విద్యార్థి దశ లోనే రాజకీయాల్లో అడుగుపెట్టిన మోహన్ రెడ్డి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా, డీసీసీ అధికార ప్రతినిధిగా, పీసీసీ అధికార ప్రతినిధిగా బాధ్యతలను నిర్వహించారు. కోనసముంధర్ సహకార సంఘం చైర్మన్ గా రెండుమార్లు ఎంపికైన మోహన్ రెడ్డి ఒకసారి జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్గా బాధ్యతలను నిర్వహించారు. తాజాగా జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్గా కొనసాగారు. మానాల మోహన్ రెడ్డి కొన్నేళ్ల నుంచి డీసీసీ బాధ్యతలను నిర్వహించాలని ఆసక్తితో ఉన్నారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, మాజీ విప్ ఈరవత్రి అనిల్ లకు అత్యంత సన్నిహితుడిగా ఉన్న మోహన్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ కమిటీ బాధ్యతలను సైతం కాంగ్రెస్ అధిష్టానం అప్పగించింది. ఇప్పటి వరకు జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చెయ్యాలని ఆసక్తి చూపిన అధిష్ఠానం టికెట్ కేటాయించలేదు. ఐనా పార్టీ నిర్ణయానికి కట్టుబడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన వంతూ కృషి చేశారు.

– హర్షం వ్యక్తం చేసిన మానాల గ్రామస్తులు –

ఊరి పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న మానాల మోహన్ రెడ్డికి రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ పదవి రావడంతో సొంత గ్రామమైన మానాల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మోహన్ రెడ్డి పదవి బాధ్యత స్వీకరణకు మానాల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలివెళ్ళి మోహన్ రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలను తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని కోరుకున్నారు.

# అన్న ధాత సుఖీభవ.

- సాహితీ హాస్పిటల్ రాము, మీనా ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం.

**హైదరాబాద్ పెన్ పవర్:**సంగారెడ్డి పట్టణంలో పేరుగాంచిన సాహితీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ రాము, మీనా నిర్వహణలో సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నాడు 'అన్నదాన' కార్యక్రమం నిర్వహించారు. సేవా సమితి సభ్యులు 'సాహితీ రాము మీనా' దంపతుల ఆధ్వర్యంలో 'అన్నదాన' కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులు వారి బంధువులు 500 మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా కేంద్ర ఆసుపత్రి ఆవరణలో సాహితీ రాము గురుస్వామి గారి ఆధ్వర్యంలో 'అన్నదాన' కార్యక్రమం



నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.